అగ్నివీర్-వాయు ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: భారత వాయుసేనలో అగ్నివీర్-వాయు ఉద్యోగాలకు ఇంటర్, డిప్లొమా పూర్తిచేసుకున్న అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సెట్విన్ సీఈఓ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. సైన్స్ విభాగాల ఉద్యోగాలకు ఇంటర్ ఎంపీసీ 50 శాతం మార్కులతో, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెసిలైజేషన్‌తో 50 శాతం మార్కులతో మూడేళ్ల డిప్లొమా కోర్సు చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అలాగే సైన్స్ కాకుండా ఇతర విభాగాల ఉద్యోగలకు 50 శాతం మార్కులతో ఇంటర్ సరాసరి 50 శాతం మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిషులో 50 శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. సీవోబీఎస్ఈ ద్వారా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలలో 50 శాతం మార్కులతో రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ చేసి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు 17 ఏళ్ల 6 నెలల నుంచి 21 ఏళ్ల లోపు వయసు ఉండాలని చెప్పారు. ఆసక్తి గల వారు http://agnipathvayu.cdac.in వెబ్‌సైట్‌లో ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 20వ తేదీ తర్వాత ఆన్‌లైన్‌లో అర్హత పరీక్ష ఉంటుందని, ఆన్‌లైన్‌కు 3 రోజుల ముందు అర్హత పరీక్ష అడ్మిట్ కార్డులు అభ్యర్థుల ఈ-మెయిల్ ఐడీకి పంపనున్నట్టు వెల్లడించారు.

వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ఆలయాన్ని, వాహనాలను శుద్ధి చేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు



స్వామివారికి పరదాలు, కురాళాలు, కర్టన్లు వితరణ చేస్తున్న దాతలు

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 20 నుంచి 28వ తేదీ వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. స్వామి బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, నామం, కర్పూరం, కిచిలీగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకులతో తయారు చేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు పూశారు. అనంతరం ఆలయాన్ని శుద్ధి చేసి స్వామివారికి ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. డెప్యూటీ ఈఓలు నాగరత్నం, గోవిందరాజన్, ఏఈఓ మోహన్, సూపరింటెండెంట్ రమేష్, ప్రధాన అర్చకుడు ఏపీ.ఆనందకుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, చలపతి పాల్గొన్నారు.

పరదాలు వితరణ

శ్రీకోదండరామాలయానికి పరదాలు, కురాళాలు, కర్టన్లు వితరణ చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రసన్నరెడ్డి అనే భక్తురాలు 5 పరదాలు, తిరుపతికి చెందిన మణి 4 పరదాలు, కురాళాలు, కర్టన్లను ఆలయ అధికారులకు అందజేశారు.

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నిక హర్షణీయం



విరుపాక్షరెడ్డి

చిత్తూరు కలెక్టరేట్ : తూర్పు రాయలసీమ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నిక హర్షణీయమని వైఎస్ఆర్‌సీపీ నాయకుడు విరుపాక్షరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని, ఇందులో భాగంగానే సర్కారు బడులను గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

చీటీల వ్యాపారి అరెస్ట్

పుత్తూరు రూరల్: పుత్తూరు పట్టణంలో ప్రభుత్వ అనుమతి లేకుండా చీటీలు నడుపుతూ ఇటీవల ఐపీ పెట్టి ఉడాయించిన వ్యాపారి మురళిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ లక్ష్మీనారాయణ కథనం.. గత 20 ఏళ్లుగా పట్టణంలో అనధికారికంగా చీటీలు నడుపుతూ తనకు ఇవ్వాల్సిన రూ.27 లక్షలను చెల్లించలేదని జయంతి అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శుక్రవారం పుత్తూరులోనే మురళిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ముగ్గురు నిందితుల అరెస్ట్

తడ: తడలోని ఓ సెల్‌ఫోన్ దుకాణంలో ఈ నెల 14వ తేదీ రాత్రి ఫోన్లు చోరీచేసిన కేసులో తమిళనాడుకు చెందిన ముగ్గురు నిందితులను శుక్రవారం ఎస్ఐ జేపీ శ్రీనివాసరెడ్డి అరెస్ట్ చేశారు. ఆయన కథనం మేరకు.. తమిళనాడులో పాత నేరస్తులైన చెన్నైకి చెందిన ఎస్ శివ, కిరుబనాథన్, కార్తికేయన్ ఈ నెల 14వ తేదీన సూళ్లూరుపేటలోని ఓ సూపర్ మార్కెట్‌లో చోరీకి యత్నించి అక్కడి నుంచి తప్పించుకుని తడకు చేరుకున్నారు. అదే రాత్రి శ్రీకాళహస్తి రోడ్డులోని ఓ సెల్ ఫోన్ దుకాణంలో నాలుగు ఫోన్లు చోరీచేశారు. ఈ కేసును విచారించిన ఎస్ఐ సిబ్బందితో కలిసి నిందితులను రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకున్నారు. 20 సంవత్సరాల వయసున్న ఈ నిందితులపై తమిళనాడులోని వివిధ పోలీస్ స్టేషన్లలో 20కి పైగా కేసులు ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF PRINICIPAL FAMILY JUDGE AT BENGALURU
M.C.No. 5064/2020

BETWEEN:
Vidya B.N. — **Petitioner**
AND:
Pavan Kumar Vedam – **Respondent**

To,
Pavan Kumar Vedam, S/o Chandrashekar, aged about 43 years. R/ at 3-7, Vaikuntapuram, MR Palli, Tirupathi, Tirupathi(Urban), Chitoor, Andhra Pradesh -- **Respondent**

WHEREAS, the petitioner have instituted the above M.C. case for Dissolution of Marriage between the Petitioner and Respondent dated 25-08-2008. As the summons to Respondent herein namely, **Pavan Kumar Vedam**, S/o Chadrashekar, from this Hon'ble court through various modes of service is returned back as unserved. An application for substitute services was filed in order to bring to your notice about the present case and the same was allowed by this Hon'ble court. You are hereby summoned to appear before this Court in person or by a pleader on 08-06-2023 at 11.00 A.M. to answer the same, failing which the case will be disposed off in your absence by placing you exparte.

Given under my hand and the seal of the court this 6th day of March 2023.

By Order of the Court
Sd/-
Sherestedar
Family Court, Bangalore

Advocate for Petitioner:
Vijay S.
Advocate
No. 225, Defence Colony
Hesarghatta Main Road
Bengaluru - 560073

సూళ్లూరుపేట పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.13/2018/ఎ1 తేది.17-03-2023

బహిరంగ వేలము ప్రకటన

2023–2024 ఆర్థిక సంవత్సరమునకు అనగా తేది.01-04-2023 నుండి 31-03-2024 వరకు సూళ్లూరుపేట పురపాలక సంఘమునకు చెందిన ఈ దిగువ తెలిపిన కూరగాయల మార్కెట్, మత్స్య/మాంసము మార్కెట్లుల, ఆశీలు మరియు బస్టాండ్ ఫీజు వసూళ్ళ చేసుకొను హక్కుకై తేది.23-03-2023, గురువారము ఉదయం 11.30 గంటలకు మునిసిపల్ కార్యాలయములో కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము జరుపబడును.

వ. నెం.	గుత్త వివరములు	ముందుగా చెల్లించ వలసిన ధరావత్తు	సమర్పించవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1	కూరగాయల మార్కెట్టు ఆశీలు వసూలు చేసుకొనుటకు తేది.01-04-2023 to 31-03-2024	రూ. 5,00,000/-	రూ. 5,00,000/-
2	మత్స్య/ మాంసము మార్కెట్టులు చేసుకొనుటకు తేది.01-04-2023 to 31-03-2024	రూ. 2,00,000/-	రూ. 2,00,000/-
3	బస్టాండు ఫీజు తేది.01-04-2023 to 31-03-2024	రూ. 1,00,000/-	రూ. 1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై తెలిపిన ధరావత్తు సొమ్మును తేది.23-03-2023, ఉదయం 10.30 లోపు పురపాలక సంఘ కార్యాలయము నందు, నగదుగా కాని / డి.డి. రూపములో కాని చెల్లించి పాటలో పాల్గొనవలెను. ఈ పురపాలక సంఘముచే ప్రకటించబడిన షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను. మరియు బిడ్డర్లు ఉండవలెను. ఎటువంటి నోటీసు లేకుండానే వేలం తేదీలు మార్పు చేయుటకు మరియు రద్దుపరచుటకు కమిషనరు గారికి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల్లో సంబంధిత రెవెన్యూ విభాగము వారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, సూళ్లూరుపేట పురపాలక సంఘము

వైద్య పరిశోధనల్లో ఎస్వీ మెడికల్ కళాశాల ముందంజ



మాట్లాడుతున్న వైద్యాధికారులు

తిరుపతి తుడా: వైద్య పరిశోధనల్లో ఎస్వీ మెడికల్ కళాశాల దేశంలోనే ముందంజలో ఉందని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం ఎస్వీ మెడికల్ కళాశాలలో విలేకరులతో మాట్లాడారు. ఐసీఎంఆర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హైదరాబాద్ సంయుక్తంగా చంద్రగిరిలోని ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన కేంద్రంలో విజయవంతంగా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 9 పరిశోధనలు పూర్తిచేశామని, మరో పదకొండు పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకున్న వారికి ఏ మేరకు వ్యాధి నిరోధక శక్తి ఉందో తెలుసుకునేందుకు పరిశోధనలు చేస్తున్నామన్నారు. యుక్త వయసులో రక్తహీనత సమస్యను ఏ విధంగా అధిగమించాలన్న దానిపై, అలాగే తాగునీటిలో ఫ్లోరిన్ శాతాన్ని కనుక్కోవడం వంటి పరిశోధనలను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎస్వీ మెడికల్ కళాశాల వేదికగా ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజులపాటు వైద్య విద్యార్థులకు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్టు చెప్పారు. సామాజిక వైద్య విద్య విభాగాధిపతి డాక్టర్ రవిప్రభు, డాక్టర్ కిరీటి, డాక్టర్ శరవణన్, డాక్టర్ పాహీం పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పుష్పయాగానికి అంకురార్పణ



పుష్పయాగానికి పుట్టమన్ను సేకరిస్తున్న ఆలయ అర్చకులు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పుష్పయాగం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, మృత్సంగ్రహనం, సేనాధి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పుష్పయాగం జరగనుంది. శ్రీవారి పుష్పయాగం సందర్భంగా శనివారం నిత్య కల్యాణోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సాహితీ బ్రహ్మోత్సవాలకు తరలిరండి



ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఇంద్ర

తిరుపతి కల్చరల్: శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో తిరుపతి మహతి కళాక్షేత్రంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో 48 గంటల పాటు వరల్డ్ రికార్డు కోసం చేపడుతున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు రచయితలు, కవులు, భాషాభిమానులు, కళాకారులు తరలి రావాలని శ్రీశ్రీకళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కింగ్ ఇంద్ర పిలుపు నిచ్చారు. శుక్రవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధిగా నియమితులైన ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సాహితీ బ్రహ్మోత్సవ ప్రోగ్రామ్ కన్వీనర్ గుత్తాహరిసర్వోత్తమ నాయుడుని ఘనంగా సత్కరించారు.

నంది సర్కిల్‌ను ఢీకొట్టిన టిప్పర్



నంది సర్కిల్‌ను ఢీకొన్న టిప్పర్

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని బసవయ్యపాళెం బైపాస్ రోడ్డు వద్ద ఉన్న నంది సర్కిల్‌ను మెగా కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులకు గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. టిప్పర్ ఢీకొన్న సమయంలో ఎటువంటి వాహనాలు అటువైపు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మద్యం మత్తులో టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కల్యాణ మండపంలో చోరీ

శ్రీకాళహస్తి: పట్టణంలోని వీఎంసీ కూడలి వద్ద ఉన్న ఓ కల్యాణ మండపంలో భారీచోరీ జరిగింది. ఈ ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ అంజుయాదవ్ కథనం మేరకు వివరాలు.. కేవీబీపురం మండలం, కళత్తూరుకు చెందిన యువతీ యుకులకు పట్టణంలోని వీఎంసీ కూడలిలోని కల్యాణ మంపడంలో గురువారం వేకువజామున పెళ్లి వేడుకలు ప్రారంభమయ్యాయి. వధూవరులకు సమీప బంధువు అయిన తిరుపతికి చెందిన మంజువాణి ఎర్రావారిపాళెంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంటారు. తన బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు తిరుపతి బ్యాంకు లాకర్ నుంచి నగలను తీసుకుని బయలుదేరారు. రాత్రి 1.30 గంటల సమయంలో 300 గ్రాముల బంగారు, వంద గ్రాముల వెండి ఆభరణాలు ఉన్న బ్యాగు తీసుకురాగా.. అది మాయమైంది. వారు శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీఐ అంజుయాదవ్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుని గుర్తించి త్వరలోనే పట్టుకుంటామని సీఐ తెలిపారు. వివాహం యథావిధిగా జరిగింది.

అప్పు తీర్చమన్నందుకు దాడి



తీవ్ర గాయాలతో మునికృష్ణ

శ్రీకాళహస్తి రూరల్: తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వమని అడగటంతో దాడి చేసిన ఘటన శ్రీకాళహస్తి మండలంలో చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి రూరల్ సీఐ అజయ్‌కుమార్ కథనం మేరకు వివరాలు.. మండలంలోని మంగళపురి పంచాయతీ, దొడ్లమిట్ట గ్రామానికి చెందిన మునికృష్ణ చెల్లెలు మునీశ్వరి అదే గ్రామానికి చెందిన రాజేంద్రకు కొంత నగదు అప్పు ఇచ్చింది. అయితే చాలాకాలం కావడంతో తీసుకున్న అప్పు తిరిగి ఇవ్వాలని గురువారం ఉదయం రాజేంద్రను అడిగింది. అయితే రాజేంద్ర, అతని కుమారుడు వంశీ దురుసుగా ప్రవర్తించడంతో మునీశ్వరి వెళ్లి ఆమె అన్న మునికృష్ణకు జరిగిన విషయం చెప్పింది. దీంతో రాజేంద్ర, మునికృష్ణ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం గురువారం రాత్రి రాజేంద్ర శ్రీకాళహస్తి నుంచి కొంత మంది వ్యక్తులను దొడ్లమిట్ట గ్రామానికి తీసుకెళ్లి మునికృష్ణపై దాడి చేశాడు. ఈ దాడిలో మునికృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా అతన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. మునికృష్ణ ఫిర్యాదు మేరకు రాజేంద్ర, అతని కుమారుడు వంశీపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వ్యవసాయం క్రమపద్ధతిలో చేయాలి



మాట్లాడుతున్న డీఏఓ ప్రసాద్‌రావు

తిరుపతి అర్బన్: వ్యవసాయం ఓ క్రమపద్ధతిలో చేస్తేనే మంచి దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్. ప్రసాద్‌రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ రబీలో 2.05లక్షల ఎకరాల్లో పంట నమోదు చేయడంతోపాటు 99శాతం ఈకేవైసీ పూర్తయ్యిందన్నారు. ఇందులో భాగంగానే ఈనెల13 నుంచి 17వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించినట్లు చెప్పారు. ఖరీఫ్‌లో రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీతో అందజేస్తామన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి మాట్లాడుతూ చిన్న తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను 33శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు చెప్పారు. కొబ్బరి, మామిడి మొక్కలు శ్రీకాళహస్తిలోని ఉద్యానశాఖ నర్సరీలో అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధికి వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఏమైనా సమస్యలుంటే పాడి రైతులు 1962 టోల్‌ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

వర్మికంపోస్టుతో కాలుష్య నివారణ



తయారైన వర్మికంపోస్టును పరిశీలిస్తున్న రిసోర్స్ పర్సన్

సత్యవేడు: వర్మికంపోస్టుతో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని జగనన్న స్వచ్ఛ సంకల్పం జిల్లా రిసోర్స్ పర్సన్ జీ.రవికుమార్ తెలిపారు. శుక్రవారం సత్యవేడులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వర్మికంపోస్టు తయారు చేయనున్నట్టు తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ, కేవీబీపురం, నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లుకు ఈనెల 23 నుంచి 28 వరకు సత్యవేడుల ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ మునిరవికుమార్, సచివాలయ కార్యదర్శులు సునీల్‌కుమార్, హరీష్, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, శానిటరీ మేస్త్రీ శివయ్య పాల్గొన్నారు.

నేడు అన్నమయ్య సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం

తిరుమల: పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం జరగనుంది. శ్రీవారి ఆలయం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా బయల్దేరి సాయంత్రం 5.30 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అన్నమాచార్య గురుపరంపరకు చెందిన శ్రీ అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప శ్రీరంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామీజీ విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా తాళ్లపాకవంశీయులను సన్మానించనున్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి. గురువారం అర్ధరాత్రి వరకు 59,776 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా.. అందులో 25,773 మంది తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.96 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనం లభిస్తోంది. దర్శన టికెట్లు లేని వారికి 24 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులు 2 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తోంది.

ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపిక



కరాటే పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

సత్యవేడు: గోవాలో ఈనెల 29, 30 తేదీలలో జరగనున్న థర్డ్ ఏసీఎస్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు సత్యవేడు విద్యార్థులు ఎంపికైనట్లు కరాటే మాస్టరు ఎస్.కన్నయ్య తెలిపారు. ఫిలోకోషి సోటోకాల్ కరాటే స్పోర్ట్స్ అకాడమీ తరపున వీరు పాల్గొంటారన్నారు. పోటీలకు ఎంపికైన వారిలో ఏ.మోక్షిత, ఏ.తనుహియా, సి.గీతిక, పి.హేమసుందరం, ఎం.దీక్షి, ఎం.మానస్ర, సి.గీతిక, కే.కౌశిక్‌వర్మ ఉన్నట్టు ఆయన వెల్లడించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS
Ph.D, Arts / Science - Part Time Ph.D, Engineering & Technology, B.Com, B.Sc., B.Tech, 100% Pass A.P. College ✆ 9393622612.

Distance/ Regular.M.Tech, B.Tech, Diploma, B.A, M.A, B.Com, M.Com, B.Sc, M.Sc, BBA, MBA, BCA, MCA, Ph.D, 10th, Inter. Maruthi Academy, Tirupati ✆ 9032030146/147.

DIRECT FINAL YEAR
Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629

FREE TRAINING
Praise The lord పేద అమ్మాయిలకు Hyd- హాస్పిటల్లో స్త్రీ-వసతి, HR మేనేజ్ + పేషెంట్ ఫ్లోర్ ... కంప్యూటర్ ... ప్రొఫెషనల్ కోర్సుల 120రోజుల ట్రైనింగ్ తర్వాత ... Ph: 9182242932

Real Estate

FOR SALE
మామిడి తోపు అమ్మకం. ఐరాల మండలం, మండల కార్యాలయానికి సమీపములో నగరి ఐండ్లు వద్ద ఐరాల-చిత్తూరు బస్సు మార్గములో సుమారు 9 ఎకరములు సీటీ వసతి, విద్యుత్ సర్వీసు, చుట్టూ కంచెవున్న మామిడి తోపు అమ్మబడును. సంప్ర: 9440703168.

HOUSE FOR SALE
అంకుర హాస్పిటల్ దగ్గర, కొరమేనుగుంట, తిరుపతి,2BHK,1200Sft ఈస్ట్ ఫేసింగ్, కార్ పార్కింగ్, తుడా అప్రూవల్ గల న్యూ ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. 9849959305, 9052674774.

తిరుపతి కాటన్‌మిల్లు, పూలవాని గుంటలో 20x60=33.3అం.లు కల్గిన పడమర ముఖం నూతనంగా నిర్మించిన అప్రూవ్డ్ ఇల్లు అమ్మబడును. 95730 58588, 9966122298.

LEASE/RENT
తిరుపతి , TTD న్యూ రోడ్డులో 11000 చ.అ. (2 ఫ్లోర్స్) సెమిఫినిష్డ్ బిల్డింగ్ (హాస్పిటల్స్, గోడౌన్స్,వేర్ హౌస్, కమర్షియల్, ఆఫీసులకు అనువైనది) బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు చేరువలో పార్కింగ్ సౌకర్యం కలదు, ✆ 9177420777.

PLOTS FOR SALE
బంగారుపాళ్యం, సాయి ఆశ్రయ వెంచర్ అప్రూవ్డ్ Plot No.02, 51,104 సైట్స్ అమ్మకానికి అందుబాటులో కలవు. సంప్రదించండి: 9949100394.

తిరుపతి ఏర్పేడు IIT,IISER,సిల్క్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,అడిదాస్ షూ కంపెనీ, సోలార్ టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగావకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు అనుకొని CC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. 9848024768.

TOLET
తిరుపతి,V.V.మహల్ రోడ్డు, బియర్ శుభమస్తు, C.M.Rకాంప్లెక్స్‌ప్రక్కన,చిన్నంగారిస్థలంలో గ్రౌండ్‌ఫ్లోర్ 1260Sftషాప్స్,హాస్పిటల్,బ్యాంక్,ఆఫీసుకు అనుకూలం. 9440511842, 8179022878.

Services

బంగారం కొనబడును
బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

HEALTH CARE

DIABETOLOGIST
డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి., జ్వరాలు, అత్యాధునిక ల్యాబొ రేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

PERSONAL CARE

CHANGE OF NAME
I, Chalapathi Diddi S/o Late Diddi Doraswamy resident of D.No.11-110/1, Poolavanigunta, Renigunta Road, Tirupati Urban, Tirupati Dist, A.P. my name is Dhiddi Chalapathi (Old Name) herein after Chalapathi Diddi (New Name) affidavit Dt.16.03.2023.

TOURS & TRAVELS
చార్‌ధామ్ యాత్ర 12-6-23, 3 tier ఏసి రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు, అమరనాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు ST ట్రావెల్స్, ✆ 9885853240.

Wanted

ICU/CCU Registered Staff Nurses, Q.B.Sc / Diploma (No Night Duties) & Qualified Lab Technician for International Super Speciality Hospital, Mangalam, Tirupati, 9052250814.

హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర),TML బైపాస్ రోడ్డులో పనిచేయుటకు సప్లయర్లు, స్టాల్ బాయ్స్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను, మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ. ✆ 9440275999, 0877-7964066.

ప్రముఖ MNC ఆఫీసుకి మేనేజర్స్(ప్రైవేట్) -12 మంది కావలెను. No Experience, A:18 to 25 Yrs, Q:B.Com, MBA, BBA, IPCC మంచి జీతం, ✆ 6309802488.

డైమండ్ వైన్ కిట్స్ సంస్థకు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 18-30 సం. అనుభవము బట్టి జీతం, ఇంటర్వ్యూ 12వ తేది, సంప్ర: భరత్ ఎంటర్‌ప్రైజెస్, కెనడినగర్, తిరుపతి, ✆ 9550412994.

తిరుపతి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం, లీలామహల్ M.R.పల్లిలల్లో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్, ప్యాకింగ్ హెల్పర్స్, అటెండర్స్,కం.ఆపరేటర్, జీతం: 10,000 (PF+ESI) కావలెను. 9989139239, 7702496719.

తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, పీలేరు పరిసర ప్రాంతాల మండలాలలో జాన్ డీర్ ట్రాక్టర్ షోరూం నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి, 8008100099.

Wanted PRO's for Admissions, Administration Officers, Contact: Seicom Junior & Degree College, Cell: 9494060614.

ప్రముఖ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, MLM లీడర్స్, MDRT, మరియు గృహిణులకు ఇంటి వద్దనే పార్ట్‌టైం వర్క్, డైలీ పేమెంట్స్, ✆ 9177223100.

కేబుల్ టీవీలో ఉద్యోగ అవకాశాలు : సూళ్లూరుపేట బ్రాంచిలో Marketing Executive గా పని చేయుటకు ఇంటర్మీడియట్ ఆ పైన విద్యార్హత కలిగి, వయస్సు: 19Y–50Y అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్వ్యూ తేది: 19.03.2023 ఆదివారము 9.00AM to 11:30AM ప్రదేశం:D.no:110,Upstair Kotak Mahendra, (Opp) More Super Market, Kollamita, Sullurupet. Ph: 84669 99049, 83419 02023.

ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 7815811791

అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 7730899503

VIP's ఇంట్లో పేషెంట్‌ను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr. Q: 5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995374999

Urgent Job Vacancy Call Center @ Hyderabad "Just Call Yazas Basha" Q: Any Degree / Inter Contact: 87902 42216

తిరుమలకు విద్యుత్ బస్సులను నడుపుటకు డ్రైవర్లు కావలెను. Qual: హెవీ లైసెన్స్ (18 నెలలు నిండిన) 8th పాస్. ఆకర్షణీయమైన జీతం. Yasaswi Services ✆ 7396599952, 54, 8977769667

Wanted Female Telecallers Freshers/ Experience, Quali:Inter/ Degree/ B.Tech, S:8000-12000 + Incentives, Location: Tirupati. ✆ 9676210766

JOB VACANCY. Age 18 to 45, 10th to Any Degree, Office job 18,000 to 25,000, Work from home 15,000 to 18,000, ✆ 9966522715.

తిరుపతి, తిరుమలలో పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ కమ్ డ్రైవర్ కుక్/వర్కర్స్, హౌస్ కీపింగ్‌క్లీనింగ్ స్టాఫ్ Male/ Female కావలెను. ✆ 9100518607.

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లు అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 15000+ ఇన్సెంటివ్స్ ఫ్రీ టికెట్ కొరకు 9059509588

For Nagari (AP) SO - Age 50 Yrs with Working Knowledtge. Sal - (23K to 25K).Free Accommodation & Canteen available, 8 hrs + 4 Off. Immediate Appointment. Contact: 9840731203, 7358188113.

ప్రముఖ HBCO సంస్థలో AM/BM గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు అభ్యర్థులు కావలెను. అర్హత 10th to డిగ్రీ (P/F), ఫ్రీ రూం, శిక్షణలో 10000/-, తర్వాత 25000 సంపాదన+బైక్. సెల్ 8897413888.

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

మహారాష్ట్ర & కర్ణాటక నందు పనిచేయుటకు లిఫ్ట్ ఇరిగేషన్ నందు అనుభవం ఉన్న మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీర్స్, మేనేజర్స్ కావలెను. సంప్ర:PVR Projects Ltd., కాల్: 040-23348080, 23338080, adm.vineela@gmail.com

హోలీక్రాస్ హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 16K-18K విజయవాడ. Ph: 9640528899/ 9640648899

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలనగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వగలరు. మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ లావాదేవీ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
తిరుపతి
శుక్రవారం । 17 । మార్చి । 2023



తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,100
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,368
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.69,200
రిటైల్ వెండి గ్రాము	రూ.71.20

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	24
చిత్తూరు	32	23
తిరుమల	28	19
గూడూరు	34	19
నగరి	33	24



విరుల దారి!

రేణిగుంట విమానాశ్రయ దారి ఆకట్టుకుంటోంది. డివైడర్లకిరువైపులా వివిధరకాల పూల మొక్కలు, మధ్యలో ఆకర్షించేలా చెట్లు చూపరులను కళ్లుతిప్పుకోనీయకుండా చేస్తున్నాయి. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

న్యూస్‌రీల్

వేగవంతంగా భూముల రీసర్వే



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: భూముల రీసర్వే వేగవంతం చేయాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచడమే కాకుండా గిట్టుబాటు కూలి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు, డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి విజయ్‌కుమార్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి శంకర్ నారాయణ, మెప్మా పీడీ రాధమ్మ, స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి శ్యాంమోహన్ పాల్గొన్నారు.

20 వరకు వర్షాలు

తిరుపతి అర్బన్: జిల్లాలో ఈనెల 20వ తేదీ వరకు వర్షాలు పడే సూచనలున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జేసీ డీకే బాలాజీ సూచించారు. వరి పండించే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదనపు సమాచారం కోసం సంబంధిత వ్యవసాయాధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

ఇంటర్ పరీక్షకు 1,161మంది గైర్హాజరు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ పబ్లిక్ పరీక్షలో భాగంగా గురువారం ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 141 కేంద్రాల్లో ఈ పరీక్షకు 42,300 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉంది. అయితే వీరిలో 1,161మంది గైర్హాజరవడంతో 41,139మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసినట్లు ఆర్ఐఓ వి.రమేష్ తెలిపారు.

ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైమ్: ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతిని గురువారం ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలన్నారు. ఆయన త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.

19న జిల్లా స్థాయి ఫుట్‌బాల్ లీగ్ పోటీలు

తిరుపతి కల్చరల్: తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి ఫుట్‌బాల్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు బి.సుధాకర్, ఎ.రెడ్డెప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రాధికార సంస్థ, తిరుపతి ఒలింపిక్ జిల్లా అసోసియేషన్ వారి సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీలు, జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఏడాది సమ్మర్‌లో జరిగే సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మారుటేరు వరి పరిశోధన కేంద్రం సందర్శన



వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్న రైతులు

రేణిగుంట: వనస్థలిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి ఆత్మ సహకారంతో జిల్లాకు చెందిన 30 మంది రైతులతో పశ్చిమగోదావరి జిల్లా మారుటేరు వరి పరిశోధన స్థానాన్ని గురువారం సందర్శించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్రాష్ట్ర రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా అక్కడికి వెళ్లినట్లు రైతులు తెలిపారు. మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎంవీ కృష్ణ, డాక్టర్ సునీత, డాక్టర్ శ్రీనివాసరావు నూతన వరి రకాలను తెలియజేశారు.

పల్లె మురిసే.. ప్రగతి మెరిసే

బడ్జెట్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు అగ్రతాంబూలం వేశారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యమిచ్చారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధుల వరద పారించారు. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేశారు. పేదవర్గాలను ఆదుకునే విధంగా కేటాయింపులు చేశారు. మహిళా సాధికారతకు వెన్నుదన్నుగా నిలిచారు. పల్లెమనసు తెలుసుకుని ప్రగతిపథంలో నడిపేలా అధికన నిధులు వెచ్చించారు. దీనిపై మేధావులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌లో కేటాయింపులు
- విద్య, వైద్యం, వ్యవసాయానికి తొలి ప్రాధాన్యం
- సాగునీటి ప్రాజెక్టులకు నిధుల వరద
- రూ.1,930 కోట్లతో పల్లెల్లో అభివృద్ధి పనులు
- రూ.1,200 కోట్లతో రోడ్ల మరమ్మతులు
- నిధుల కేటాయింపుల్లో సీఎం జగన్ ఉదారత
- ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి పెద్దపీట



సాక్షి, చిత్తూరు: రాష్ట్ర బడ్జెట్‌లో చిత్తూరు ఉమ్మడి జిల్లాకు పెద్దపీట వేశారు. విద్య, వైద్యం, సంక్షేమ, అభివృద్ధి వంటి రంగాలకు అధిక ప్రాధాన్య తనిస్తూ సమతూకంతో కేటాయింపులిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు పాదయాత్రలో ప్రజలకిచ్చిన హామీలను దాదాపుగా నెరవేర్చారు. ప్రస్తుత బడ్జెట్‌లో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రతిపాదనలకు పచ్చజెండా ఊపుతూ కేటాయింపులు చేశారు. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి 2023–2024 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో జిల్లాకు కేటాయింపులు ప్రధానంగా..

సాగుకు పెద్ద సాయం



ఉమ్మడి జిల్లా పరిధిలో 6.8 లక్షల మంది రైతులు ఉండగా ఏటా 3 లక్షల హెక్టార్లలో పంటలు సాగుచేస్తున్నారు. అందులో ఖరీఫ్‌లో 2.21 లక్షల హెక్టార్లకుగాను వేరుశనగను 1.36 లక్షల హెక్టార్లలో సాగుచేస్తారు. రబీలో మొత్తం 80 వేల హెక్టార్లలోపంటలు సాగుచేయగా 40 వేల హెక్టార్లలో వరి సాగుచేస్తారు. ఏటా రైతు భరోసా ద్వారా 4.36 లక్షల రైతు కుటుంబాలకు రూ.7,500 చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తున్నారు. ఈ–క్రాప్ నమోదుతో ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. సాగుకు అవసరమైన రూ.లక్ష మేర బ్యాంకుల రుణం పొందిన రైతులకు సున్నా వడ్డీని వర్తింపజేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 951 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 411 బోర్లను డ్రిల్‌చేశారు. వీటన్నింటికీ బడ్జెట్‌లో అధిక మొత్తంలో నిధులు కేటాయించారు.

ప్రాజెక్టులకు నిధుల వరద

నిధుల విడుదల రూ.కోట్లలో..

గాలేరు-నగరి	తెలుగుగంగ
855.35	232.08
హెచ్ఎన్ఎస్ఎస్	సోమశిల రిజర్వాయర్
122.69	41
ఎస్ఎస్ కెనాల్	కండలేరు ఎత్తిపోతల
41.92	11.54

నారీ..ప్రగతి భేరీ



మహిళా సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుంచి ప్రాధాన్యమిస్తోంది. ఇందులో భాగంగా బడ్జెట్‌లోనూ భారీ కేటాయింపులు చేపట్టింది. వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, చేయూత పథకాల ద్వారా జిల్లాలోని మహిళా లబ్ధిదారులకు మరింత చేయూత అందనుంది.

సంతోషమని'పింఛన్'



పేద, బడుగు, బలహీన వర్గాలకు, వితంతు, దివ్యాంగుల కోసం ప్రతినెలా ప్రభుత్వం రూ.వేల కోట్లను కేటాయిస్తోంది. తాజాగా 5,44,787 మందికి రూ.1791.84 కోట్లను కేటాయించారు. దీంతోపాటు వచ్చే ఏడాది జనవరి నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచనున్నారు.

వైద్యం..మరింత నాణ్యం



వైద్యం, కుటుంబ సంక్షేమానికి ఉమ్మడి జిల్లాకు రూ.1,200 కోట్లు కేటాయించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 108 సేవలు, 104 సేవలు, ఫ్యామిలీ ఫిజీషియన్, కుటుంబ సంక్షేమం వంటి ప్రాధాన్యత కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నారు.

అభివృద్ధికి దారిది



ఉమ్మడి జిల్లాలో ఆర్‌అండ్‌బీ రోడ్లకు రూ.1,200 కోట్లు కేటాయించారు. ఎండీఆర్, ఎస్‌హెచ్, సీఆర్ఎఫ్, ప్రభుత్వ భవన నిర్మాణల కోసం ఖర్చు చేయనున్నారు. అలాగే రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, విస్తరణ, హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. దాదాపు 300 కిలోమీటర్ల మేర రోడ్డు వేయనున్నారు.

అమ్మఒడి..చదువుల బడి



చదువుకు పేదరికం అడ్డు కారాదని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా ప్రతి ఏటా అర్హులైన తల్లుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున జమచేస్తున్నారు. 1 నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న 3,51,333 మంది తల్లుల ఖాతాల్లో రూ.527 కోట్లు జమచేయనున్నారు.

పారిశ్రామికం..అభివృద్ధి పథం



ఉమ్మడి జిల్లాలో చిన్నతరహా పరిశ్రమలకు మరింత ప్రాధాన్యమిచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు రూ.120 కోట్లు కేటాయించారు. దీనిద్వారా 1,645 పరిశ్రమలకు రాయితీ ద్వారా లబ్ధి చేకూర్చారు. దీంతో మరిన్ని పరిశ్రమలు స్థాపనతో యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పల్లెకు 'నిధుల' పండగ



బడ్జెట్‌లో పల్లె ప్రగతికి నిధుల వరద పారించారు. మునుపెన్నడూ లేనివిధంగా గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేశారు. రహదారులు, ప్రభుత్వ భవన నిర్మాణలు, పరిశ్రమలపరంగా ఎంఎస్ఎంఈల రాయితీలకు ప్రాధాన్యమిచ్చారు. సచివాలయాలు, ఆర్‌బీకే, డిజిటల్ గ్రంథాలయాలు, బల్క్‌మిల్క్ కలెక్షన్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం రూ.800 కోట్లు కేటాయించారు. ఈఏపీ, పీఎంజీఎస్‌వై పథకాల కింద రహదారుల నిర్మాణానికి రూ.200 కోట్లు విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో 1,411 పంచాయతీలుండగా జలజీవన్‌మిషన్, నీటి కొళాయి కనెక్షన్, రక్షిత నీటి పథకాలు, వాటర్ గ్రిడ్ పథకాల కోసం రూ.130 కోట్లు కేటాయించారు. ప్రతి ఇంటికీ ఉచితంగా తాగునీటి కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి జలజీవన్ మిషన్, ఇతర పథకాల కింద ఉమ్మడి జిల్లాకు రూ.600 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్లో రూ.1,401 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.1,930 కోట్లు కేటాయించారు. దీంతో పల్లెల రూపురేఖలే మారనున్నాయి.

విద్యారంగానికి అధిక నిధులు



విద్య, వైద్య, ఆరోగ్య, మహిళ శిశు సంక్షేమమే ప్రధానం. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించింది. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి విద్యే.. అలాంటి విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయించడం అభినందనీయం. ఇది అన్ని వర్గాల బడ్జెట్. **- డాక్టర్ పొట్ట మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం**

నేతన్న జీవనోపాధికి భరోసా



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏటా వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా ఏటా రూ.24 వేలు అందిస్తున్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి నేతన్న నేస్తం పథకం కోసం రూ.200 కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయం.

- నక్కా వెంకటేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్, వెంకటగిరి

బడుగులకు మేలు



పలు పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం మొదటి నుంచి కృషి చేస్తోంది. ఈ బడ్జెట్‌లో పేదరిక నిర్మూలన దిశగా బడుగులు వేసింది. ఇది ప్రజలకు మేలు చేసే బడ్జెట్.

- రత్నంరెడ్డి, ప్రజాహిత సంస్థ అధ్యక్షుడు, చిత్తూరు

విద్యారంగానికి పెద్దపీట



ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పేదలు ఉన్నత చదువులు చదివేందుకు ప్రత్యేక బాటలు వేసింది.

-మునిరెడ్డి, పల్లం (ఏర్పేడు)



ఇది పేదల బడ్జెట్



బడ్జెట్ జనరంజకంగా ఉంది. కోవిడ్‌తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవ గొప్పగా ఉంది. వ్యవసాయం, విద్య, వైద్యం, సంక్షేమానికి, మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా నిధులను కేటాయించడం ప్రజాఆరోగ్యానికి ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యనిస్తుందో అర్థం చేసుకోవచ్చు. పేదలకు మరింత ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ ఇది.

- వెంకటేగౌడ, పలమనేరు ఎమ్మెల్యే

ఆశాజనకం



గత ప్రభుత్వాలకు భిన్నంగా బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి దళితుల ప్రభుత్వమని చాటింది. ఎస్సీల అభ్యున్నతికి రూ.8,384.93 కోట్లు, ఎస్టీలకు రూ.2,438 కోట్లు కేటాయించడం హర్షణీయం. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నకు యావత్ దళిత జాతి అండగా నిలుస్తుంది. **- మల్లారపు మధు, ఎస్వీయూ పాలక మండలి సభ్యుడు**

పేదల అభ్యున్నతికి ప్రాధాన్యం



ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా సంక్షేమ పథకాల కోసం బడ్జెట్‌లో రూ.54 వేల కోట్లకు పైగా కేటాయింపులు చేయడం హర్షణీయం. అభివృద్ధికి కూడా రూ.40 వేల కోట్లపైగా కేటాయించడాన్ని స్వాగతించాల్సిందే.

- కృష్ణకుమార్, న్యాయవాది, చిత్తూరు

వైద్యానికి ఆయుష్



పేద ప్రజలకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రభుత్వం తొలి నుంచి శ్రద్ధ వహిస్తోంది. పల్లె జనానికి ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను పరిచయం చేసింది. బడ్జెట్‌లో వైద్యానికి రూ.15 వేల కోట్ల వరకు కేటాయించి పెద్దపీట వేయడం అభినందనీయం.

-రవిరాజు, డీఐఓ

ప్రాజెక్టులకు ప్రాధాన్యం



బడ్జెట్‌లో ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. నేను న్యాయవాది అయినా నాకు రైతులతో అనుబంధం ఉంది. సత్యవేడు నియోజకవర్గంలో అత్యధికంగా వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టుకు రూ.232 కోట్లు కేటాయించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

-ఆర్ గోపీనాథ్, న్యాయవాది, సత్యవేడు

ముత్యాలమ్మా.. దీవించమ్మా!



భక్త జన సందోహంగా మారిన తూర్పుకనుపూరు

చిల్లకూరు: తీర ప్రాంతమైన తూర్పుకనుపూరు భక్తులతో నిండిపోయింది. ముత్యాలమ్మ జాతరలో భాగంగా మూడవ రోజైన గురువారం అమ్మవారు వెండి చీరలో దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. పోలేరమ్మ గుడివద్ద భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా కనుపూరుకు భక్తులు పోటెత్తారు. పొంగళ్లపెట్టి ఆలయం ఎదుట వరపడి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

యారా గురునాథస్వామి ఉత్సవం

జాతరలో అంతర్భాగమైన యారా గురనాథస్వామి గ్రామోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. గంగమిట్టకు సమీపంలోని ఇసుక దిబ్బపై ఉంచిన గురనాథస్వామి ఉత్సవ విగ్రహం వద్ద పంబలోళ్లు చేసిన విన్యాసాలు ఆకట్టున్నాయి. ముందుగా గంగ పెట్టెకు గొల్లలు పూజలు చేసిన అనంతరం ఉత్సవం ముందు అక్కదేవతలు, నడుస్తుండగా గురునాథస్వామి ఉత్సవాన్ని కొనసాగించారు.

మొక్కు చెల్లించి..



సారె సమర్పిస్తున్న దిశ రాష్ట్ర చైర్‌పర్సన్

ముత్యాలమ్మకు దిశ రాష్ట్ర చైర్‌పర్సన్ నిడిగుంట అరుణ మొక్కులు చెల్లించారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని కొనియాడారు.

టీచర్స్ ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి

- వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి ఘన విజయం
- ఉత్కంఠంగా సాగిన లెక్కింపు
- 1,055 ఓట్ల మెజారిటీ

సాక్షి, తిరుపతి/చిత్తూరు కలెక్టరేట్: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ బలపరచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘన విజయం సాధించారు. శుక్రవారం వేకువజాము వరకు ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపులో 1,055 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించారు. తర్వాతి స్థానంలో పీడీఎఫ్ అభ్యర్థి బాబురెడ్డి నిలిచారు. చిత్తూరులోని ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రంలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ముందంజలో నిలిచారు. దీంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు.

మొదటి రౌండ్ నుంచే ఆధిక్యం

వైఎస్ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థికి మొదటి రౌండ్ నుంచే ఆధిక్యత కనబరిచారు. ఈ ఎన్నికలకు 27,694 ఓట్లకు గాను 24,741 ఓట్లు పోలయ్యాయి. నాలుగు రౌండ్లలో వైఎస్ఆర్‌సీపీ బలపరిచిన అభ్యర్థికి 10,862 ఓట్లు నమోదయ్యాయి. పీడీఎఫ్ అభ్యర్థి బాబురెడ్డి 8,908 ఓట్లు వచ్చాయి. పోటీలో ఉన్న మరో ఆరుగురు అభ్యర్థుల్లో శ్రీరామమూర్తికి 325, కుట్టబోయిన బ్రహ్మానందానికి 623, ధనంజయ శివయోగికి 31, పర్వతనేని ప్రవీణకు 36, ఎల్‌సీ రమణారెడ్డికి 3,465, లక్కు అనసూయకు 41 ఓట్లు పడ్డాయి. నాలుగు రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఏ అభ్యర్థికి 50 శాతానికి పైన ప్రాధాన్యత ఓట్లు నమోదు కాలేదు. దీంతో రాత్రి 10.30 గంటలకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టారు.

ఆరుగురు అభ్యర్థుల తొలగింపు

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మొదటి ప్రాధాన్యత రాకపోయే 50 శాతానికి పైగా ఓట్లు నమోదుకాకపోవడంతో రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు చేపట్టారు. ఈ క్రమంలో పోల్ అయిన ఓట్లలో తక్కువ ఓట్లు వచ్చిన ఆరుగురు అభ్యర్థులను తొలగించారు. వారికి వచ్చిన ఓట్లలో రెండవ ప్రాధాన్యత ఓట్లను మెజారిటీ ఉన్న అభ్యర్థుల్లో కలిపారు. ఈ విధంగా ఉత్కంఠగా కౌంటింగ్ కొనసాగింది. చివరికి 1,055 ఓట్ల మెజారిటీతో వైఎస్సార్‌సీపీ బలపరచిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలుపొందారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం పట్ల ఆ పార్టీ అభ్యర్థులు భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెల్లని ఓట్లే 456 నమోదవడం గమనార్హం.

విద్యాభివృద్ధే గెలిపించింది



పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన విద్యాభివృద్ధే తనను గెలిపించిందని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.

సిపాయి భరోసా పథకం ప్రారంభం



నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: సిపాయి భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని పాతవీరాపురంలో ఆయన నూతనంగా ప్రవేశపెట్టిన సిపాయి భరోసా పథకాన్ని ప్రారంభించారు. పాతవీరాపురంలో ఇటీవల మృతిచెందిన మధురాంతకం మునికృష్ణారెడ్డి కర్మక్రియలకు హాజరయ్యారు. మృతుడి కుటుంబ సభ్యులు మధురాంతకం మునెమ్మకు సిపాయి భరోసా పథకం కింద ఏడాదికి సరిపడా 35 రకాల నిత్యావసర సరుకులు అందజేశారు.



శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో గురువారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్టుమెంట్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 63,535 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 24,349 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.96 కోట్లు భక్తులు సమర్పించారు. టైం స్లాట్ టోకెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టోకెట్లు లేని వారికి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారు 2 గంటల్లో దర్శించుకోగలుగుతున్నారు.

జీపీఎస్ పద్ధతిలో కోర్టు సమన్లు

తిరుపతి లీగల్: కేసుల్లో ప్రతివాదులకు కోర్టు నుంచి నోటీసులు, సమన్లను ఇకపై జీపీఎస్ పద్ధతిలో జారీ చేస్తామని న్యాయశాఖ ఉద్యోగులు తెలిపారు. ఈ క్రమంలో తిరుపతి కోర్టు సిబ్బందికి గురువారం తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఇదివరలో కోర్టుల నుంచి సమన్లు, నోటీసులను కోర్టు అమీనా, ప్రాసస్ సర్వర్లు ప్రతివాదుల ఇళ్లకు వెళ్లి నేరుగా అందజేసేవారు. అక్కడ వారు లేకపోతే డోర్ లాక్డ్ అని, సమన్లు తీసుకోలేదని కోర్టులో దాఖలు చేసేవారు. దీంతో కేసులు వాయిదా పడడడంతోపాటు న్యాయవాదులు తిరిగి స్టాంప్‌లు వేసి ప్రాసెస్ కట్టడంతో కక్షిదారుడికి ఖర్చు అధికమయ్యేది. వీటిని అరికట్టడానికి రాష్ట్ర హైకోర్టు సమన్లు, నోటీసుల జారీలో మార్పులు తీసుకువచ్చింది. ఇకపై ప్రతివాదులు నోటీసులు తీసుకోకపోయినా, వారు అడ్రస్‌లో లేకపోయినా సెల్‌ఫోన్‌లో ఫొటో తీసి సిబ్బంది అప్‌లోడ్ చేయాల్సి వుంటుంది. కేసులో పేర్కొన్న ప్రతివాది అడ్రస్‌కు కోర్టు సిబ్బంది వెళితే ఫోన్లో లొకేషన్ తెలుస్తుంది. దీంతో ప్రతివాదిగా వున్నవారికి అమీనా సమన్లు జారీ చేశారాలేదా అనేది తెలిసిపోతుంది.

రేపు ప్రత్యేక లోక్ అదాలత్

తిరుపతి కోర్టు ఆవరణలో శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్టు తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు తెలిపారు. పెండింగ్, వ్యాజ్యం వేయని కేసులను పరిష్కరిస్తామన్నారు. ఐదు బెంచ్‌లను ఏర్పాటు చేశామన్నారు.

వేరుశెనగ విత్తనం అమ్మబడును
గోసమ్మతిత వ్యవసాయం ద్వారా (సుమారు 25 ఎకరాలలో) పండించినటువంటి వేరుశెనగ వెరైటీ TAG 24 విత్తనం కాయ రెడీగా అందుబాటులో ఉన్నది. కావలసిన వారు సంప్రదించగలరు.
కార్తీక్ రెడ్డి
వాకాడు (మం), గూడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లా. సెల్ : 93906 89943

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి రెవెన్యూ సెక్షన్ — టెండరు ప్రకటన
ROC No.TTD-47022 (32)/16/2023-Revenue Sec-TTD
తిరుపతి వద్ద వివిధ ప్రదేశాలలో గల 41 నెంబర్ల ఖాళీగా ఉన్న రూమ్స్/షాప్స్/ఓపెన్ స్పేస్/క్యాంటీన్లు/పార్కింగ్ స్థలం లైసెన్సింగ్‌కు ఇచ్చేందుకు 28.03.2023న టెండర్లు కోరబడుచున్నవి. వివరాల కోసం వెబ్‌సైట్ http://www.tirumala.org కి లాగిన్ కావలెను. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి ఫోన్ నెంబరు: 0877-2284246 / అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (రెవెన్యూ) కార్యాలయం, TTD, తిరుపతి, రూమ్ నెం.106, TTD అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, కె.టి.రోడ్, తిరుపతి వారిని సంప్రదించవలెను.
ROC No.PR4/13952/Adv.No.432/PRO/2023 /Dt: 16.03.2023 — కార్యనిర్వహణాధికారి

SWAYAMBHU SRI VARASIDDI VINAYAKA SWAMI VARI DEVASTHANAM
KANIPAKAM (V), IRALA (M), CHITTOOR DISTRICT
E-Procurement Tender Notice (2nd Call)
Rc.No.A2/203 /2023 Dated : 14.03.2023
e-tenders are invited for the Providing Security Guards to Swayambhu Sri Varasiddi Vinayaka Swamy Vari Devasthanam for the period from 01-04-2023 to 31-03-2024 (1 Year). For further information login to the https://www.tender.apeprocurement.gov.in (Marketing) and contact Phone No. 08573-281747, 80194 20804 and 94917 77020.
Sd/-Executive Officer & Deputy Collector

పోదాం రండి.. గురుకులానికి..!



పలమనేరులోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాల (ఇన్‌సెట్) విద్యార్థులు

- ఐదో తరగతి, ఇంటర్మీడియెట్ ప్రవేశాలకు దరఖాస్తు
- ఈనెల 24 వరకు గడువు, వచ్చే నెల 23న ఎంట్రెన్స్
- సీటు సాధిస్తే మంచి భవిష్యత్తుకు పునాది

పలమనేరు: చదువుపై ఆసక్తి ఉన్న వారికి గురుకులాలు సువర్ణావకాశంగా మారాయి. ఇక్కడ ఉచిత వసతి సౌకర్యంతో ఉత్తమ విద్యను అందుకోవచ్చు. పేద, మధ్యతరగతి వర్గాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2023–24 విద్యా సంవత్సరానికి ఆంగ్ల మాధ్యమంలో చేరేందుకు సాంఘిక సంక్షేమ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తుకు ఈనెల 24 తుది గడవు. వచ్చేనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో ప్రవేశం దక్కితే ఇంటర్ వరకు ఉచితంగా చదువుకోవచ్చు. నీట్/ఐఐటీల ప్రవేశాలకు సిలబస్‌తో పాటే శిక్షణ ఉంటుంది.

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఎక్కడెక్కడంటే

చిత్తూరు జిల్లాలో ఏడు చోట్ల ఈ కళాశాలలున్నాయి. బాలికలకు సంబంధించి చిత్తూరు, పలమనేరు, గంగాధర నెల్లూరు, కుప్పం (పరమసముద్రం)లో, బాలురకు సంబంధించి పూతలపట్టు, విజిలాపురం(శాంతిపురం), రామకుప్పంలో కళాశాలలు ఉన్నాయి. వీటిలో చిత్తూరు, పలమనేరు, రామకుప్పంలో ఇంటర్ కళాశాలలున్నాయి. తిరుపతి జిల్లాకు సంబంధించి పది గురుకులాలున్నాయి. బాలికలకు డక్కిలి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరులో, బాలురకు కోట, నాయుడుపేట, వాకాడు, చిల్లకూరు, పూడూరులో ఉన్నాయి. ఈ గురుకులాల్లో మొత్తం 80 సీట్లుండగా, ఎస్సీలకు 60, కన్వర్టెడ్ ఎస్సీలకు 10, ఎస్టీలకు 5, బీసీలకు 4, ఇతరులకు ఓ సీటు చొప్పున రిజర్వేషన్ ఉంటుంది.

అర్హతలివి

వయస్సు: ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1.9.2010 నుంచి 31.8.2014 మధ్య జన్మించి ఉండాలి. మిగిలిన వారు 1.9.2012 నుంచి 31.8.2014 మధ్య జన్మించి ఉండాలి.

- 2021–22 విద్యా సంవత్సరంలో 3తరగతి, 2022–23లో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువు పూర్తిచేసి ఉండాలి.
- తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2022–23 నాటికి రూ.లక్ష మించి ఉండరాదు.

రిజర్వేషన్ వివరారాలు

ఎస్సీలకు 75 శాతం, బీసీ–సీ 12శాతం, ఎస్టీ ఆరు శాతం, ఇతరులకు శాతం

దరఖాస్తు విధానం

htt pr://e pfpcet.a pcfrr.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
ధరఖాస్తుకు ఎటువంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు.
దరఖాస్తులో ఐదో తరగతిలో చేరే పాఠశాల,కళాశాల వివరాలు నమోదు చేయాలి ఆన్‌లైన్‌లో నమోదు చేశాక పాఠశాలలు/కళాశాలల మార్పు కుదరదు

ఎంపిక విధానం

ప్రవేశ పరీక్షలో వచ్చే మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ, సీట్ల కేటాయింపు ఉంటుంది.

ఇంటర్ ప్రవేశానికి అర్హతలివి

- 2022–23లో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులు మాత్రమే
- 31.8.23 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి ఎస్సీ వెల్ఫేర్ హాస్టళ్ల చదివిన వారికి ఏడాది మినహాయింపు
- తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. లక్షలోపు ఉండాలి
- ఎస్సీలకు 75 శాతం, కన్వర్టెడ్ క్రిస్టియన్స్‌కు 12శాతం, ఎస్టీలకు 6శాతం. బీసీలకు 5 శాతం, ఓసీలకు 2శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారు

ప్రవేశ పరీక్ష సిలబస్ ఇలా..

గణితంలో 25 ప్రశ్నలు, ఫిజికల్ సైన్స్ 15, బయోలజీ 15, సోషియల్ 15, ఇంగ్లిష్ 15, లాజికల్ రీజనింగ్‌లో 15 ప్రశ్నలుగా ఉంటాయి.

సద్వినియోగం చేసుకోవాలి



గురుకులాల్లో ఐదోతరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. దరఖాస్తు గడువు ఈనెల 24దాకా ఉంది. పేద, మధ్యతరగతి వారికి ఇదో మంచి అవకాశం . ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలి. సందేహాలుంటే సంబంధిత గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించవచ్చు.

డాక్టర్ జయభారతి, డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్

పేద పిల్లలకు వరం



చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇదో మంచి అవకాశం. ఐదో తరగతిలో చేరితే ఇంటర్ దాకా చదువు, వసతి, అవరసమైన సదుపాయాలు ఉచితంగా ఉంటాయి. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల శిక్షణ ఉంటుంది. ఉన్నతమైన కోర్సుల్లో చేరేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

టి.పద్మజ, ప్రిన్సిపల్, గురుకుల పాఠశాల/కళాశాల, పలమనేరు

స్కేటింగ్ రికార్డుల ఘనాపాటి వేద నరసింహ

–తిరుపతి నగరంలో వేడుకగా విజయోత్సవ ర్యాలీ



చేతిలో కప్, జాతీయ జెండాలు చేతపట్టుకుని విజయోత్సవ ర్యాలీ చేస్తున్న వేదనరసింహ. చిత్రంలో కోచ్ ప్రతాప్, తదితరులు

తిరుపతి కల్చరల్: స్కేటింగ్‌లో మేటి ఘనాపాటిగా తిరుపతికి చెందిన వేద నరసింహ పలు ప్రపంచ రికార్డుల కైవశం చేసుకున్నారు. తిరుపతి కొర్లగుంటలోని ప్రశాంత్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో వేద నరసింహ మూడో తరగతి చదుతున్నాడు. స్కేటింగ్‌లో అద్బుత నైపుణ్యత కలిగిన విద్యార్థి ఈనెల 6వ తేదీన ఏర్పేడు నుంచి వెంకటగిరి, రావూరు, పెంచలకోన, బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు మీదుగా గూడూరు వరకు నాన్‌స్టాప్‌గా 270 కిలోమీటర్లు స్కేటింగ్‌లో పాల్గొని గ్లోబల్ రికార్డులు కైవశం చేసుకున్నారు. ఫలితంగా ఈనెల 12వ తేదీన ఏషియన్ పసిఫిక్ రికార్డ్, వజ్ర వరల్డ్ రికార్డులు సాధించారు. ఈమేరకు ప్రశాంత్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో తమ విద్యార్థి రికార్డుల ప్రతిభను చాటుతూ గురువారం విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. తిరుమల బైపాస్ రోడ్డులోని టీఎంసీ నుంచి కొర్లగుంట పురవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాలుపంచుకోవడం వారి సమగ్ర వికాసానికి దోహదం చేస్తుందన్నారు. రికార్డుల విజేత వేద నరసింహను ఆయనతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఏప్రిల్ 6న తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

తిరుమల: తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి ఏడున్నర మైళ్ల దూరంలో వెలసిన శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం ఏప్రిల్ 6న జరుగనుంది. పురాణ ప్రాశస్త్యం ప్రకారం తిరుమలలోని శేషగిరుల్లో 3.50 కోట్ల పుణ్యతీర్థాలు ఉన్నాయని ప్రతీతి. వీటిలో స్వామివారి పుష్కరిణి, కుమారధార, తుంబురు, రామకృష్ణ, ఆకాశగంగ, పాపవినాశనం, పాండవ తీర్థాలు ధర్మ, జ్ఞాన, భక్తి, వైరాగ్య, ముక్తిప్రదాలు కలిగిస్తాయి. ఈ తీర్థాల్లో ఆయా పుణ్యఘడియల్లో స్నానమాచరిస్తే సర్వపాపాలు తొలగి ముక్తికలుగుతుందని పురాణ వైశిష్ట్యం. ఫాల్గుణ మాసంలో ఉత్తర ఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన భక్తులు తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటారు.

పలు చోట్ల పిడుగుల వర్షం

చౌడేపల్లె: మండలంలోని పందిళ్లపల్లెలో టి.సుబ్రమణ్యంకు చెందిన కొబ్బరి చెట్టుపై గురువారం పిడుగు పడింది. గ్రామంలో సాయంత్రం పిడుగులతో కూడిన గాలీవాన కురిసింది. సుబ్రమణ్యం ఇంటిలోని కొబ్బరి చెట్టుపై పిడుగుపడింది. దీంతో ఎల్‌ఈడీ టీవీ, స్మార్ట్ సెల్ ఫోన్, కదిరప్పకు చెందిన టీవీ, ఫ్రిడ్జి, సెల్‌పోన్ కాలిపోయాయి.

కుప్పం రూరల్: కుప్పం మండలం పూరాళ్లబండచేను గ్రామంలో పిడుగుపడి పూరిల్లు దగ్ధమై ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంట్లో ఉన్న కనకప్ప భార్య చిన్నమ్మ, మనుమరాలు కదిరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. పూరింటిలో మంటలు చెలరేగాయి. చిన్నమ్మ, కదిరమ్మను స్థానికులు ఇంటి నుంచి బయటకు తీసుకు వచ్చి 108లో కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి కాగా, ఇంట్లో దాచుకున్న 1.3 లక్షల నగదు, 25 గ్రాముల బంగారం కాలిపోయింది. కనకప్ప కుటుంబానికి స్థానిక వైఎస్సార్ సీపీ నేత మల్లప్ప సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇదే మండలంలోని ఎన్.కొత్తపల్లి పంచాయతీ సజ్జలపల్లెలో కొబ్బరిచెట్టుపై మరో పిడుగు పడింది. చెట్టు పూర్తిగా కాలిపోయింది.

పలమనేరు: పలమనేరు మండలంలోని పెంగరగుంట పంచాయతీ ముసలిమొడుగు ప్రాంతంలో గురువారం కురిసిన అకాల వర్షానికి పలు మామిడి తోటల్లో మామిడి పిందెలు నేలరాలాయి. వడగండ్ల వర్షంతో రైతులకు నష్టం వాటిల్లింది. అరగంటపాటు వర్షం పడడంతో వాతావరణం పూర్తిగా చల్లబడింది.

పన్నులు చెల్లించకుంటే వాహనాల సీజ్

తిరుపతి మంగళం : త్రైమాసిక పన్నులు చెల్లించకుంటే వాహనాలు సీజ్ చేస్తామని జిల్లా రవాణాశాఖ అధికారి సీతారామిరెడ్డి తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 1,331 వాహనాలకు గాను 772 మాత్రమే పన్నులు చెల్లించారని పేర్కొన్నారు. మిగిలిన వాటిని రోడ్లపై నడిపితే సీజ్ చేయడంతో పాటు 200 శాతం అపరాధ రుసుము విధిస్తామన్నారు. వాటిలో తిరుపతి కార్పొరేషన్ వాహనాలు 31 ఉన్నాయి. 772 వాహనాలకు సంబంధించి రూ.29.50 లక్షలు వసూలు చేశామని, ఫిబ్రవరిలో ట్యాక్స్ చెల్లించకుండా రోడ్డుపై తిరుగుతున్న 159 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.16.78 లక్షలు వసూలు చేశామని వెల్లడించారు.

రూ.4.90 కోట్లతో విద్యుత్ అభివృద్ధి పనులు

చిత్తూరు కార్పొరేషన్: ఉమ్మడి జిల్లాలో ట్రాన్స్‌కో పరిధిలో రూ.4.90 కోట్లతో వివిధ అభివృద్ధి పను లు చేస్తున్నట్లు ఆశాఖ సివిల్ విభాగం డీఈ జగదీ శ్వర్‌నాయుడు తెలిపారు. గురువారం చిత్తూరులో నూతనంగా నిర్మిస్తున్న ఎస్‌పీఎం(ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రం)ను డీఈ శ్రీనివాసమూర్తితో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు చురుగ్గా సా గుతున్నాయన్నారు. గతంలో కాంట్రాక్టర్ పనుల్లో అలసత్వం ప్రదర్శించడంతో కొత్త కాంట్రాక్టర్‌ను నియమించామని తెలిపారు. రూ.70 లక్షలతో ఎస్‌పీఎం నిర్మాణ పనులు జరుగుతు న్నాయని, ఈనెలాఖరులోపు పనులు పూర్తవుతాయని తెలిపారు. పుంగనూరులో రూ.80 లక్షలతో ఎస్‌పీఎం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పిల్లర్‌బీమ్ వరకు పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పుంగనూరులో డివిజన్ కార్యాలయంలో ఈఈ, డీఈ, ఈఆర్వో, ఏఈ కార్యాలయాలను లిఫ్ట్ సౌకర్యంతో రూ.2.50 కోట్లతో జీ ప్లస్ 2 భవనం నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. సదుంలో రూ.90 లక్షలతో సబ్‌డివిజన్ కార్యాలయాన్ని నిర్మిస్తామని తెలిపారు. చిత్తూరు అర్బన్ ఈఈ కార్యాలయంలో ఈఈ, ఈఆర్వో కార్యాలయ భవనాలు, నాగలాపురంలో సబ్‌డివిజన్ కార్యాలయాన్ని రూ.90 లక్షలతో జీప్లస్ వన్ విధానం, జిల్లా స్టోర్‌లో రోడ్డు నిర్మాణం కోసం రూ.80 లక్షలు అవసరమని నివేదికలు పెట్టామని వివరించారు. జిల్లాలో 7 ఎస్‌పీఎం కేంద్రాలు ఉన్నాయని, 2 నిర్మాణంలో ఉన్నాయని డీఈ శ్రీనివాసమూర్తి తెలిపారు. రోజు 120 ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు చేస్తున్నట్లు వివరించారు.

కట్టుదిట్టంగా కౌంటింగ్

- అధికారుల పర్యవేక్షణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- అబ్జర్వర్, ఏజెంట్ల సమక్షంలో తెరిచిన స్ట్రాంగ్ రూమ్‌లు
- కౌంటింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులు, ఏజెంట్లు



అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో టీచర్ ఎన్నికల ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

సాక్షి, తిరుపతి/చిత్తూరు కలెక్టరేట్ : తూర్పు రాయలసీమ పరిధిలోని ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎస్వీ సెట్‌లో గురువారం కట్టుదిట్టంగా ప్రారంభమైంది. ఉదయం 7 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సెక్షన్ ఆఫీసర్లు రోహిత్‌కుమార్, సౌరబ్‌రానా, దీపక్‌కుమార్, అబ్జర్వర్‌లు కాటమనేని భాస్కర్, కోన శశిధర్, బరిలోని అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరిచారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్, జేసీ వెంకటేశ్వర్ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించారు. ఉదయం 8 గంటలకు సీసీ కెమెరాలు, వీడియో కవరేజీ నడుమ కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, డీఆర్వో రాజశేఖర్, జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీవో రేణుక, తిరుపతి, అన్నమయ్య జిల్లాల డీఆర్వోలు, ఇతర అధికారులు, బరిలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం

ప్రతిక్షణం ఉత్కంఠ నడుమ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉపాధ్యాయ ఎన్నికలకు పోలైన 24,741 ఓట్లను 25 ఓట్ల చొప్పున కట్టలు కట్టే ప్రక్రియను కొనసాగించారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించారు. ఓట్లను అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో అక్కడ ఏర్పాటు చేసిన 14 టేబుళ్లకు పంపిణీ చేశారు. ఒక్కో టేబుల్ కు 500 ఓట్ల చొప్పున 14 టేబుళ్లకు 7,000 ఓట్లను అందజేశారు. అలా ఒక్కో రౌండ్‌కు ఏడు వేల చొప్పున మూడు రౌండ్లల్లో 21,000 ఓట్లను లెక్కించారు. ఆఖరిగా నాల్గవ రౌండ్‌లో 3,741 ఓట్లను లెక్కించారు. రాత్రి 8 గంటల వరకు టీచర్ల మొదటి ప్రాధాన్యత ఓట్లను నాలుగు రౌండ్లల్లో లెక్కించారు. ప్రతి రౌండ్ ఉత్కంఠగా సాగింది.

పట్టభద్రుల ఓటింగ్ ప్రారంభం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2,69,023 ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రులకు లక్షల్లో ఓట్లు నమోదు కావడంతో 25 ఓట్ల చొప్పున కట్టలు కట్టేందుకు 10 గంటలకు పైగా పట్టింది. 40 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్‌కు 1000 ఓట్ల చొప్పున ఒక రౌండ్‌కు 40,000 ఓట్లను లెక్కించేలా అధికారులు చర్యలు చేపట్టారు. సాయంత్రం 5.30 గంటలకు మొదటి రౌండ్ లెక్కింపు ప్రారంభమైంది. మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగుతూనే ఉంది. మొత్తం 7 రౌండ్లల్లో పట్టభద్రుల ఎన్నికల ఓట్లను లెక్కించనున్నారు. ఈ ప్రక్రియ రెండో రోజు శుక్రవారం కూడా కొనసాగనుంది.

రహదారి రక్తసిక్తం

- రామచంద్రాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం
- టిప్పర్ ఢీకొని ఒకరి మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు
- మిన్నంటిన బంధువుల రోదనలు



మృతి చెందిన కేశవులురెడ్డి (ఫైల్)



గాయపడిన సురేష్ వద్ద రోదిస్తున్న బంధువులు

రామచంద్రాపురం: రహదారి రక్తసిక్తమైంది. తెగిపడిన శరీర అవయవాలతో భయానక వాతావరణం నెలకొంది. మండలంలోని రాయలచెరువుపేట సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిపాలైన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. స్థానికుల కథనం.. రాయలచెరువుపేట గ్రామానికి చెందిన కేశవులురెడ్డి ఇంటి వద్ద నీళ్లతోడే మోటారు పాడైంది. దీన్ని రిపేరు చేసేందుకు ఎలక్ట్రీషియన్ సురేష్(48)ని వెంటబెట్టుకుని పచ్చికాపల్లం వెళ్లి మోటారుకు కావాల్సిన విద్యుత్ సామా న్లు కొనుగోలు చేసి ఒకే బైక్‌లో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలోని రాయలచెరువుపేట సమీపంలో తిరుపతి వైపు వెళ్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కేశవులురెడ్డి కాలు, సురేష్ చేయి తెగిపడ్డాయి. రోడ్డంతా రక్తసిక్తమైంది. విషయం తెలుసుకున్న బంధువులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనం సహాయంతో క్షతగాత్రులను తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కేశవులురెడ్డి(47) మృతిచెందాడు. సురేష్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది. బంధువుల రోదనలు మిన్నంటాయి.

తొమ్మిది రోజుల్లో రెండు ప్రమాదాలు

మండలంలో తొమ్మిది రోజుల వ్యవధిలోనే టిప్పర్లు ఢీకొని ఇద్దరు మృతిచెందారు. ఈనెల 7వ తేదీన దుర్గసముద్రం ప్రధాన రహదారిలో టిప్పర్ ఢీకొనడంతో సీరామాపురం ఇందిరమ్మకాలనీకి చెందిన నాగమణి అక్కడికక్కడే మృతిచెందింది.

సాక్షి క్లాసిఫైడ్స్

Education
ADMISSIONS
Ph.D, Arts / Science - Part Time Ph.D, Engineering & Technology, B.Com, B.Sc., B.Tech, 100% Pass A.P. College ✆ 9393622612.

Real Estate
TOLET
తిరుపతి,V.V.మహల్ రోడ్డు, నియర్ శుభమస్తు, C.M.Rకాంప్లెక్స్‌ప్రక్కన,చిన్నంగారిప్లాజాలో గ్రౌండ్‌ఫ్లోర్ 1260Sft.షాప్స్,హాస్పిటల్,బ్యాంక్,ఆఫీసుకు అనుకూలం. 9440511842, 8179022878.

Services
బంగారం కొనబడును
బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

ASTROLOGY
శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454

PERSONAL CARE

CHANGE OF NAME
I, K. Febilash (Kandarassery Febilash) @ Febilash KM, S/o KK Mohan (Mohan Kandarassery Krishna), resident of D.No. 234, Chinnakapuveedhi,Tirupati Urban Mandal, Tirupati-517501, Chittoor Dist., A.P. In my Aadhar card my name mentioned as K.Febilash (correct name) and in all educational records my name mentioned as Febilash K M. Both names are one and the same & pertains to me only.

TOURS & TRAVELS
చార్‌ధామ్ యాత్ర 12-6-23, 3 tier ఏసీ రైలు, 16రో॥ టికెట్ ఒక్కింటికి 32వేలు. అమరనాథ్ యాత్ర 28-6-23, 16రో॥ టికెట్ ఒక్కింటికి 30వేలు ST ట్రావెల్స్. ✆ 9885853240.

Wanted
ICU/CCU Registered Staff Nurses, Q.B.Sc / Diploma (No Night Duties) & Qualified Lab Technician for International Super Speciality Hospital, Mangalam, Tirupati, 9052250814.
హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర),TML బైపాస్ రోడ్డులో పనిచేయుటకు సప్లయర్లు, స్టాల్ బాయ్స్, క్లీనింగ్ స్టాఫ్ కావలెను, మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ. ✆ 9440275999, 0877-7964066.
ప్రముఖ MNC ఆఫీసుకి మేనేజర్స్(ఫ్రెషర్స్) -12 మంది కావలెను. No Experience, A:18 to 25 Yrs, Q:B.Com, MBA, BBA, IPCC మంచి జీతం, ✆ 6309802488.
తిరుపతి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం, లీలామహల్ M.R.పల్లిలల్లో పనిచేయుటకు ఆఫీస్‌బాయ్, ప్యాకింగ్ హెల్పర్స్, అటెండర్స్,కం.ఆపరేటర్, జీతం: 10,000 (PF+ESI) కావలెను. 9989139239, 7702496719.
చిత్తూరు నందు వృద్ధాప్యంలో వున్న మగ మనిషికి 24 గం. సేవ చేయుటకు అనుభవం గల Male Caretaker కావలెను. మంచి జీతం+భోజనం ఫ్రీ. ✆ 96182 94507.
తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, పీలేరు పరిసర ప్రాంతాల మండలాలలో జాన్ డీర్ ట్రాక్టర్ షోరూం నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి, 8008100099.
Wanted PRO's for Admissions, Administration Officers, Contact: Seicom Junior & Degree College, Cell: 9494060614.
ప్రముఖ సంస్థలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, MLM లీడర్స్, MDRT, మరియు గృహిణులకు ఇంటి వద్దనే పార్ట్‌టైం వర్క్ డైలీ పేమెంట్స్, ✆ 9177223100.
ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 7815811791
మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 8573833520, 9059633520
VIP's ఇండ్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995374999

Urgent Job Vacancy Call Center @ Hyderabad "Just Call Yazas Basha" Q: Any Degree / Inter Contact: 87902 42216
తిరుమలకు విద్యుత్ బస్సులను నడుపుటకు డ్రైవర్లు కావలెను. Qual: హెవీ లైసెన్స్ (18 నెలలు నిండిన) 8th పాస్, ఆకర్షణీయమైన జీతం. Yasaswi Services ✆ 7396599952, 54, 8977769667
Wanted Female Telecallers Freshers/ Experience, Quali:Inter/ Degree/ B.Tech, S:8000-12000 + Incentives, Location: Tirupati. ✆ 9676210766
కపిల్ చిట్స్‌లో ఉద్యోగ అవకాశాలు : సూళ్లూరుపేట బ్రాంచిలో Marketing Executive గా పని చేయుటకు ఇంటర్మీడియట్ ఆ పైన విద్యార్హత కలిగి, వయస్సు 19Y–50Y అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఇంటర్వ్యూ తేది: 19.03.2023 ఆదివారము 9.00AM to 11.30AM ప్రదేశం:D.no:110,Upstair Kotak Mahendra, (Opp) More Super Market, Kollamita, Sullurupet. Ph: 84669 99049, 83419 02023.
ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586
గ్లోబల్ సర్టిఫైడ్ కంపెనీ నందు గొప్ప అవకాశం, ఇంటి వద్ద చేస్తూ నెలకు 20 వేలు పైన సంపాదన. నిరుద్యోగులు, గృహిణులు, 18+ అందరూ అర్హులే. ✆ 96194 16636
WANTED FEMALE TELECALLERS For Banking Process. (Salary: 10K-15K with incentives) R.C. Road, Near Mubharak Shopee, Tirupati. Contact : 99490 26923.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact 9705444178 9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడం లేదు. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు — ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED PRINCIPAL
For a reputed school in Tirupati. P.G with B.Ed, min 10 yrs of exp. in Teaching & Administration, Age below 50 yrs may share the resume to the WhatsApp No. 9849092981

WANTED
Driver for Eicher Truck
Pasuparthy Polymers Pvt. Ltd., C-6. APIIC, Industrial Estate, Renigunta Road, Tirupathi
Cell: 9700505133 Email : dpasuparthy@hotmail.com

WANTED
తిరుపతిలో ప్రముఖ జ్యువెలరీ షోరూం నందు పనిచేయుటకు అనుభవం గల వారు కావలెను.
ఇంటర్వ్యూ సమయం: ఉ.10.30గం॥లకు నుండి సా.5.30గం॥ల వరకు
KVR JEWELLERS
AIR-By Pass Road, Near Annamaiah Circle, Tirupathi, Cell: 77024 96916

JCB WALK-IN INTERVIEW GOLDFIELDS
WANTED JCB SALES ENGINEERS/SERVICE ENGINEERS (MALE) TO WORK AT GUDUR / NAIDUPET / SULLURUPET / SRIKALAHASTHI
Having qualification of DME/DAE/ITI/MBA for promoting JCB machinery sales/ service.
Experience in Construction Equipment / Automobile experience in sales/service is an added advantage for the candidates. Fresher's can also apply.
Branch Incharge Having qualification of MBA / Any graduation to work as Branch Incharge at Naidupeta having similar experience in administration field with computer skills.
Salary is not a constraint for the right candidates.
INTERVIEW DATE: 17.03.2023 onwards. TIMING: 10:00 am to 5:00 pm.
VENUE M/s GOLD FIELDS
Thummur Road, Opp. Govt. Jr. College, Naidupeta, Tirupati Dt
Cell No:93943 82077, 95426 06600 E.Mail : goldfieldshr@gmail.com

SREE VENKATESWARA COLLEGE OF ENGINEERING
(Approved by AICTE - New Delhi & Affiliated to JNTUA-Anantapuram)
Accredited with NAAC-A Grade and ISO 9001 : 2015 CERTIFIED Institution
North Rajupalem, Kodavaluru, SPSR Nellore, Pin : 524316
Website : www.svcn.ac.in. Contact : 70326 42099
WANTED NON-TEACHING STAFF
Applications are invited for the following positions

S.No	Department	Position	Qualification & Experience
1.	Administration	Public Relations Officer	Any UG/PG with Engg Colleges experience
		Tele Callers/DTP Operators	Any UG/PG with Computer Knowledge and Good Communication Skills
		Accounts Dept Staff	B.Com/M.Com with Computer Knowledge and Experience(Tally)
2.	Maintenance	Bus Drivers	Heavy License and Experienced drivers
		Hostel Wardens (Male/Female)	Any UG with Hostel Experience

- Salary commensurate with qualification and experience
- Resume with scanned certificates to be sent to careers@ svcn.ac.in on or before 20-03-2023
- Interview date will be intimated after verification of resume.
- Contact No : 86398 80288, 96667 07082
PRINCIPAL